# కడప-అన్నమయ్య
# వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
శుక్రవారం 09 జనవరి 2026


## ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి మండిపల్లి
### రాయచోటిలో ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి వినతి

రాయచోటి, జనవరి 8, ప్రభాతవార్త



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సిఎం చంద్రబాబు నాయుడుని అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయచోటిలో ప్రణాళికబద్ధమైన అభివృద్ధి చేపట్టేందుకు అవసరమైన పలు అంశాలను మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల విస్తరణతో పాటు రాయచోటిని సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. అలాగే రాయచోటి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కోరారు. మంత్రి వినతికి స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాయచోటిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడతామని, అవసరమైన సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని సీఎం స్పష్టం చేశారు. రాయచోటి అభివృద్ధి విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారన్నారు.

## అన్నమయ్య జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు
### అప్రమత్తమైన పోలీసులు

మదనపల్లెక్రైమ్, జనవరి 08 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లా మదనపల్లె కోర్టు లో బాంబు పెట్టినట్లు గురువారం బెదిరింపు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో డిఎస్పీ సూచనల మేరకు సీఐలు రవి నాయక్, కళా వెంకటరమణ, ఎస్ఐ లు సిబ్బందితో వచ్చి, న్యాయమూర్తులను, న్యాయవాదులను, కోర్టు సిబ్బందిని అప్రమత్తం చేశారు.



# సంతృప్తికర స్థాయిలో సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లె, జనవరి 8, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం మదనపల్లి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలలో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పింఛన్ల పంపిణీ, గ్రామపంచాయతీ సేవలు, ఆర్టీసీ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలు, తదితర సేవలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలు, ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించగా మదనపల్లె కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ సమావేశంలో



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సంతృప్తి కర స్థాయిలో సేవలు అందించాలని ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎమ్మెస్ ఎంఈ పార్కుల ఏర్పాటులో భూ సమీకరణ పెండింగ్లో ఉంటే వెంటనే దానిపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### పట్టాదారు పాస్ పుస్తకంలోని క్యూఆర్ కోడ్ ద్వారా భూమి మరియు
# భూ యజమాని వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు

పీలేరు, జనవరి 8 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరి మండలంలో దేవలపల్లి గ్రామంలో గురువారం పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ ద్వారా భూ యజమాని మరియు భూమి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కలకడ మండలం దేవలపల్లి గ్రామంలోని గ్రామ సచివాలయంలో నిర్వహించబడిన పట్టాదారు పారసీ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబడుతున్న రెవెన్యూ గ్రామ సభలలో రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రిసర్వే కార్యక్రమంలో అధునాతన సాంకేతికత ద్వారా భూ సమస్యలను మరియు వివాదాలను పరిష్కరించగలుగుతామన్నారు. ఈ అధునాతన సాంకేతికతతో సెంటీమీటర్ కూడా తేడా జరగకుండా రి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. అధునాతన సాంకేతికత ద్వారా రైతుకు ఎంత భూమి ఉంది, ఎక్కడ ఉంది తదితర అంశాలను చాలా స్పష్టంగా మరియు సులభంగా గుర్తించగలుగుతామన్నారు. రెవెన్యూ గ్రామ సభలను సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్.. పలువురు లబ్ధిదారులతో... పట్టాదారు పాసుపుస్తకంలో సరైన వివరాలు నమోదు చేసి ఉన్నారా లేక ఏమైనా తప్పులు ఉన్నాయా, ఆధార్ నెంబరు సరిగా ఉందా వంటి పలు ప్రశ్నలను అడగగా సరైన వివ



రాజముద్రలతో కలిగిన పాసు పుస్తకం అందజేస్తున్న కలెక్టర్

రాలను చేర్చి ఉన్నారని లబ్ధిదారులు సమాధానం ఇచ్చారు. పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లితే వెంటనే పరిష్కరించాలని మండల తాసిల్దారును ఆదేశించారు. మండల తాసిల్దార్ మహేశ్వరి మాట్లాడుతూ నూతన పట్టా దారు పాసు పుస్తకాలను లబ్ధిదారు కానీ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎవరైనా వచ్చి పాత పుస్తకాన్ని ఇచ్చి నూతన పట్టాదారు పాసు పుస్తకాన్ని తీసుకో వచ్చని సూచించారు. నూతన పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ను ఏ విధంగా వినియోగించుకోవాలి అనే అంశంపై పాసుపుస్తకాలు తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులకు కూలంకషంగా వివరించారు. వివరాల్లో తప్పులుంటే అర్జి పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు.

## సంక్రాంతి పండగకు ఊర్లకు వెళ్లే ప్రజలకు డీఎస్పీ సూచనలు

కడప క్రైం, జనవరి 8, ప్రభాతవార్త:



సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలు ఊర్లకు వెళ్లాల్సి వస్తే ఇంటికి బలమైన తాళాలు వాడాలని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. ఇంట్లో విలువైన వస్తువులు, ముఖ్యమైన పత్రాలు, నగదు బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవాలన్నారు. ఇంటి బయట తాళాలు వేయకుండా లోపలికి వేసుకోవాలని సూచించారు. ఎల్హెచ్ఎంఎస్ సేవను వినియోగించుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుమానాస్పదమనిస్తే డయల్ 112 లేదా స్థానిక పోలీసు స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పొరుగు వారితో సమన్వయం, మీరు లేని సమయంలో పక్కింటి వారికి సమాచారం ఇవ్వడం వలన వారు గమనిస్తుంటారన్నారు. రాత్రివేళ ఇంటి ముందు భాగం, గ్యారేజీ, ఆవరణలు వెలుగుతో ఉండేలా చూసుకోవాలన్నారు. వీలైతే వాచ్డాగ్స్ లేదా వాచ్మెన్లను ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. మీ ఇంటిని కాపాడడానికి మీరు తీసుకునే ఒక్క చిన్న జాగ్రత్త ఒక పెద్ద నేరాన్ని నివారించగలదన్నారు. అందుకే పోలీసుల పిలుపు ప్రకారం ప్రతి కడప పౌరుడు ఈ సూచనలను పాటిస్తూ భద్రతా బాధ్యతలో భాగస్వామిగా మారాలన్నారు.

## మట్కా ఆడుతున్న ఇరువురు అరెస్ట్

కడప క్రైం, జనవరి 8, ప్రభాతవార్త:

కడప వన్టౌన్ సీఐ చిన్న పెద్దయ్య ఆదేశాల మేరకు గురువారం ఎస్సై అమర్నాథ్రెడ్డి ఆధ్వర్యంలో మట్కాపై విస్తృత దాడులు నిర్వహించడం జరిగింది. మట్కా ఆడుతున్న షేక్ ఖాజావల్లీతో పాటు షేక్ గౌస్బాషాను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నగరంలోని మురళీ థియేటర్ సమీపంలో మట్కా ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో రూ.3200 నగదు స్వాధీనం చేసుకొని మట్కాస్లిప్పులు, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అమర్నాథ్రెడ్డి తెలిపారు.



## పేద పిల్లలకు అండగా నిలవడం అభినందనీయం



రాయచోటి, టౌన్ జనవరి8 ప్రభాతవార్త

సేవా దృక్పథంతో పేద ప్రజలను, చిన్నారులను ఆదుకోవడమే నిజమైన భక్తి అని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని గుట్టపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో, శ్రీ అయ్యప్ప స్వామి సేవా సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పేద పిల్లల ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురుస్వామి వీరబల్లి బయారెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, దాతలు సమకూర్చిన నూతన వస్త్రాలను ఎస్పీ స్వయంగా చిన్నారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. “సమాజంలో వెనుకబడిన వర్గాల పట్ల, ముఖ్యంగా పేద పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. శ్రీ అయ్యప్ప స్వామి సేవా సొసైటీ సభ్యులు మరియు దాతలు కలిసి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరం. విద్యార్థులు మరియు పిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి. పోలీసు శాఖ ఎప్పుడూ ప్రజల భద్రతతో పాటు, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందిస్తుంది. దాతలు మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు రావాలని,“ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టణ ఇన్స్పెక్టర్ బి.వి.చలపతి, రాయచోటి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుళాయప్ప, అయ్యప్ప స్వామి ట్రస్ట్ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ
### భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతం





రాజంపేట, జనవరి8, ప్రభాతవార్త

రాజంపేట పట్నం రాంనగర్ లో వెలసిన సద్గురు సాయినాథ మందిరంలో మొదటి సంవత్సరంలో మొదటి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. షిరిడి సాయినాధుని ప్రత్యేకంగా అలంకరించారు. పూలాభిషేకం నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగుల పూలతో చూడముచ్చటగా అలంకరించారు. ఈ సందర్భంగా సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించారు. శివలింగ ఆకారంలో మహిళా భక్తులు దీపాలను వెలిగించారు. అంతేకాకుండా సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున దంపతులు సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. బాబా భక్తులు పల్లవి సేవలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ సి సుధాకర్, బాబా ఆలయం అర్చకులు అప్పజోడు విజయ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## నియమాలు తప్పనిసరిగా పాటించాలి



కడప క్రైం, జనవరి 8, ప్రభాతవార్త:

పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని పోలీసు అధికారులు పేర్కొన్నారు. 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు స్కూలు బస్సు, ఆటోడ్రైవర్లకు పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులతో వెళ్లే వాహనాల్లో సహాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కే, దిగే సమయంలో నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ కేట్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని రకాల పత్రాలు కలిగి ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి ఆటోలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలవరం ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక

వేంపల్లి: జనవరి 08 ప్రభాతవార్త



పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అని,ప్రకృతి ప్రసాదించిన వరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అన్నారు. 1980 సంవత్సరంలోనే ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య 150 అడుగుల ఎత్తులో నిర్మించే విధంగా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2004వ సంవత్సరం జూలై మాసంలో ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో పరిపాలనా మంజూరు ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పాలనలోనే మొత్తం ప్రాజెక్టులో 32 శాతం పూర్తి అయింది. రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్ర విభజన చట్టంలో సెక్షన్ 90 ద్వారా పోలవరం ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే ఈ ప్రాజెక్టు 2016 నాటికి అన్ని విధాలా పూర్తి అయి ఉండేది.

## పొలతల క్షేత్రంలో బహిరంగ వేలంపాట

పెండ్లిమర్రి, జనవరి 8, ప్రభాతవార్త:

మహాశివరాత్రి సందర్భంగా పొలతల మల్లేశ్వర స్వామి ఆలయ దేవస్థానం నందు గురువారం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ రాజారెడ్డి తెలిపారు. టెంకాయల విడిదినంలో అమ్ముకునేందుకు సుధాకర్రెడ్డి రూ.6.20లక్షలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. టెంకాయలు 4 రోజులకు రాజశేఖర్రెడ్డి రూ.4.05లక్షలకు, టోల్గేటును వి.నాగభూషణంరెడ్డి రూ.4.25లక్షలు టోలు గేటు 4 రోజులకు శ్రీనివాసులురెడ్డి రూ.2.40 లక్షలకు, కొబ్బరి చిప్పలకు చిన్నరెడ్డయ్య రూ.17.15లక్షలకు, దేవస్థానం వస్త్రాలు మునిరత్నమ్మ రూ.4.42లక్షలు, గోవుపేడ ను బాలనాగిరెడ్డి రూ.46వేలకు, బియ్యం, బేడలు మునిరత్నమ్మ రూ.46వేలకు, దేవుని పటాలు ప్రతాప్ రూ.62వేలకు పాటలు పాడి దక్కించుకున్నారు.

## సంక్రాంతి సంబరాల ఆహ్వానం

కడప కార్పొరేషన్ జనవరి 8 ప్రభాతవార్త:

అందమైన ప్రకృతి సోయగానాల నడుమ పాలకొండల మధ్య వెలసిన కడప శిల్పారామంలో ఈనెల 11వ తేదీ నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శిల్పారామం పరిపాలన అధికారి ఎస్ కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. గురువారం కడప స్టేట్ గెస్ట్ హౌస్ లో విలేకరులతో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మిస్పా మూవీ వారి సహకారంతో 11వ తేదీ ఆదివారం మహిళామృతులకు చుక్కల ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని విజేతలకు బహుమతుల ప్రధాన ఉంటుందని తెలిపారు. 14వ తేదీ బుధవారం మిను డాన్స్ బృందం అకాడమీ వరిచే సాంస్కృతిక కార్యక్రమాల తో పాటుగా భోగిమంటలు ఉంటాయన్నారు. 15వ తేదీ గురువారం గంగిరెద్దుల ఆటలు, ఆర్కే డాన్స్ అకాడమీ వారిచే నృత్య ప్రదర్శన ఉంటుందని చెప్పారు. 16వ తేదీ కళాతరంగిని వారిచే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు గాలిపటాల ఎగిరివేత ఉంటుందని చెప్పారు. 18వ తేదీ ఆదివారం రోజున సర్వేశ్వర డాన్స్ అకాడమీ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కడప శిల్పారామంలో జరగబోయే సంక్రాంతి ఉత్సవాలకు మహిళలు పిల్లలు పెద్దలు కుటుంబ సమేతంగా తరలిరావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం సిబ్బంది రామచంద్ర, ఓబులేసు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు మరువలేనివి

పులివెందుల, జనవరి 8 , ప్రభాతవార్త :

ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు మరువలేనివి అని గ్రామ సర్పంచ్ దేవి అన్నారు. కళాశాల నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు “జాతీయ సేవా పథకం“ లో భాగంగా లింగాల మండలం పెద్దకుడాల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం గురువారం ముగిసింది. చివరి రోజున గ్రామంలో “మొక్కలు నాటే కార్యక్రమం“ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ పి.దేవి విచ్చేసారు. ప్రత్యేక అతిధులుగా లింగాల మండలం పెద్దకూడాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎం.ఈ.ఓ రామకృష్ణయ్య, స్కూల్ అధ్యాపకుడు వాసుదేవ రెడ్డి లు పాల్గొన్నారు. కళాశాల జాతియ సేవా పథకం అధికారి ఇంజనీర్ నజ్మా మరియు డాక్టర్ జయమ్మ ఈ ఏడు రోజుల కార్యక్రమాలను గురించి సభలో సంక్షిప్త నివేదికగా వివరించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన సర్పంచ్ పి. దేవి ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలో బాగా సేవ చేశారని అభినందించారు. ఈ ఏడు రోజుల కార్యక్రమం విజయవంతం చేసినందుకు గ్రామస్థులకు, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లుకు ధన్యవాదాలు తెలిపారు. ముగింపు రోజు జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో మందార మొక్కలు నాటే కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహ వంతులైన గ్రామస్థులు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు ఇంజినీర్ నజ్మా మరియు డాక్టర్. జయమ్మ, సర్పంచ్ దేవి, ఎంఈఓ రామకృష్ణయ్య, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, పీడి. డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్ కుమార్, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.






## క్యాన్సర్ బాధితులకు కేశాలు దానం

**మదనపల్లె, జనవరి 8 ప్రభాతవార్త :**



కేశాలను దానం చేస్తున్న దృశ్యం

క్యాన్సర్ బాధితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలని హెల్పింగ్ మైండ్స్ తలపెట్టిన హేయిర్ డోనేషన్ కార్యక్రమంలో భాగంగా మదనపల్లెకు చెందిన రేణుక కేశాలను దానం చేశారు. గురువారం హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్దిక్ ఆధ్వర్యంలో మహిళ కేశాలను దానం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలమొక్క, ప్రశంసాపత్రం అందించి అభినందించారు. గతంలో కుమార్తె, ప్రస్తుతం తల్లి కేశాలను దానం చేయడం పట్ల హెల్పింగ్‌మైండ్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటి వరకు 5మంది క్యాన్సర్ బాధితులకు ఉచితంగా విగ్గులు అందించినట్లు తెలిపారు. హెల్పింగ్‌మైండ్స్ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురిచే అభినందనలు పొందుతోంది.

## సామాజిక సదస్సును జయప్రదం చేయండి

**బహుజనసేన అధ్యక్షులు శ్రీచందు**

**మదనపల్లె, జనవరి 8 ప్రభాతవార్త :**


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మదనపల్లె కేంద్రంలో ఈనెల 17న జరిగే ముస్లిం, క్రిస్టియన్ల సామాజిక సదస్సును జయప్రదం చేయాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు తెలిపారు. గురువారం రాయలసీమ దయానంద్ బిషప్‌ను కలసి శాలువతో సన్మానం చేసి సదస్సుకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈసందర్భంగా శ్రీచందు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రిస్టియన్లపై జరుగుతున్న దాడుల పట్ల దేశ, రాష్ట్ర చట్టాలపట్ల చర్చించి ఒక నిర్దిష్టమైన చట్టాన్ని రాష్ట్రంలో తీసుకురావాలన్నారు. క్రిస్టియన్ సమాజాన్ని చైతన్యపరిచి జాగృతి చేయాలని తెలియజేశారు. అనంతరం సిఎస్ఐ అడ్మిని స్టేట్ నాయకులు ప్రశాంత్ పోస్టర్లు ఆవిష్కరించి సామాజిక సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సుదీర్, జాకబ్, మహబూబ్‌బాను,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న నవోదయ ప్రవేశ పరీక్షలు

**మదనపల్లె, జనవరి 8 ప్రభాతవార్త :**

అన్నమయ్య ఉమ్మడి చిత్తూరు జిల్లా వలసపల్లె నందు ఉన్న జవహార్ నవోదయ విద్యాలయంలో 2026 విద్యాసంవత్సరానికి సంబంధించి 9, 11వ తరగతులకు ఫిబ్రవరి 7న ప్రవేశపరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.గీత ఓ ప్రకటనలో తెలిపారు. 11వ తరగతిలో ప్రవేశపరీక్షకు పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎ.సెంటర్, బి.సెంటర్ కేంద్రం నందు ఉదయం 11గంటల నుంచి మద్యాహ్నం 1.30గంటలవరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 9వ తరగతి ప్రవేశానికి హోప్ మున్సిపల్ హైస్కూల్, జవహార్‌నవోదయ విద్యాలయం నందు ఉదయం 11.15నిమిషాల నుంచి మద్యాహ్నం 1.45గంటల వరకు జరుగుతుందన్నారు. అభ్యర్థులు ప్రవేశపరీక్షకు ఉదయం 10గంటలోగా చేరుకోవాలన్నారు. హాల్‌టికెట్లు అన్‌లైన్‌లో డౌన్‌లోడు చేసుకోవాలన్నారు. హాల్ టికెట్ డౌన్‌లోడులో ఏదైనా సమస్య ఉన్నా హెల్‌డెస్క్ 8919956395, 8074305048 పోన్‌నెంబర్లను సంప్రదించాలన్నారు.

## బిటి కళాశాల యూనివర్శిటి హామీ ఏమైంది

**బహజన యువసేన నాయకులు**

**మదనపల్లె, జనవరి 8 ప్రభాతవార్త :**


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బిటి కళాశాలను యూనివర్శిటిగా మారుస్తామన్న హామీ ఏమైందని బహుజనయువసేన అధ్యక్షులు పునిత్ ప్రశ్నించారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, బిటి కళాశాల ట్రస్టు సభ్యుల తీరుపై తీవ్రస్థాయిల విమర్శలు చేశారు. గత ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు బిటి కళాశాలను యూనివర్శిటిగా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం యూనివర్శిటి ఊసే ఎత్తడం లేదన్నారు. అందుకు భిన్నంగా కళాశాల భవనాలను జిల్లా కేంద్రం పేరుతో ప్రభుత్వ కార్యాలయాలకు అప్పగిస్తున్నారన్నారు. ఎలాంటి ముందస్తు ప్రకటనలు, పత్రికా ప్రకటనలు లేకుండా కళాశాల భవనాలను ప్రభుత్వంకు అప్పగించడం వెనుక కుట్రదాగి ఉందన్నారు. కళాశాల ట్రస్టు సభ్యులు కుమ్మకై చారిత్రాత్మక కళాశాలను మూసివేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం బిటి కళాశాలను యూనివర్శిటిగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు జిలానిబాషా,ఆది, శశికుమార్, నాగరాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద 108ఉద్యోగులు నిరసన

**మదనపల్లె, జనవరి 8 ప్రభాతవార్త :**


నిరసన తెలుపుతున్న 108 ఉద్యోగులు

సమస్యలపై గురువారం మదనపల్లె కలెక్టరేట్ వద్ద 108 కాంట్రాక్టు ఉద్యోగులు సిఐటియు పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు రామాంజులు, జిల్లా అధ్యక్షులు రమణయాదవ్, ప్రధాన కార్యదర్శి చలపతిలు మాట్లాడుతూ ఈనెల 12 తరువాత 108ఉద్యోగులు ఏ క్షణంలోనైనా సమ్మెలోకి వెళ్ళనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వేతనం రూ.4వేలు పెంచుతూ జీఓనెంబర్ 49ఇచ్చినప్పటికి పూర్తిస్థాయి వేతనం అమలు చేయకుండా కేవలం రూ.2వేలు ఇవ్వడం జరికాదన్నారు. ఉద్యోగులను మోసంచేస్తొందన్నారు. కనీసం పేస్లిప్‌లు కూడా ఇవ్వకుండా వ్యవహరిస్తున్న భవ్య యాజమాన్యంపై అధికారుల చర్యలు శూన్యమని తెలిపారు. చిన్నకారణాలతో 108 ఉద్యోగులను తొలగిస్తున్నారన్నారు. అధికారులైన స్పందించి 108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం డిఆర్ మధుసూదన్‌రావుకు సమ్మె నోటీసు అందించారు.

## వైసిపి రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్‌సెక్రటరీగా తుర్ల ఆనంద్

**మదనపల్లె, జనవరి 8 ప్రభాతవార్త :**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీగా న్యాయవాది తుర్ల ఆనంద్‌యాదవ్‌ను నియామకం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు ఇచ్చారు. పట్టణంలో ప్రముఖ న్యాయవాదిగా ఉన్న తుర్ల ఆనంద్‌యాదవ్ రాష్ట్ర, జిల్లా కమిటిలో ఇప్పటికే పలు హోదాల్లో పదవులు అలంకరించారు. ఈసందర్బంగా న్యాయవాది తుర్ల ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ తనకు ఈపదవి కట్టబెట్టడం పట్ల రాష్ట్ర అధిష్టానానికి అభినందనలు తెలిపారు. తుర్ల ఆనందయాదవ్ రాష్ట్ర యాదవసంఘానికి అధ్యక్షులుగా ఉంటున్నారు. నియామకం పట్ల పలవురు అభినందిస్తున్నారు.

## హుండీ ద్వారా రూ. 48.85లక్షల ఆదాయం

**బోయకొండ(చౌడేపల్లి), జనవరి 8 ప్రభాతవార్త**


హుండీ లెక్కింపు దృశ్యం

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ. 48, 85,165లు ఆదాయంగా సమకూరిందని ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. కొండపై 31 రోజులకు గాను నిర్వహించిన హుండీ ద్వారా నగదుతోపాటు 19 గ్రాముల బంగారం, 292గ్రాముల వెండిని భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. రణభేరీ గంగమ్మ వద్దగల హుండీ ద్వారా రూ. 28,943లు ఆదాయంగా సమకూరిందన్నారు. చిత్తూరు జిల్లా దేవాదాయధర్మాదాయశాఖ ఎసీ చిట్టెమ్మ, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది, సేవక్‌లు పాల్గొన్నారు.

## కులాల పేరుతో రెచ్చగొడితే ఖబర్దార్

**పులివెందుల ,జనవరి 8 , ప్రభాతవార్త :**



పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కులాల ప్రస్తావన తీసుకురావడాన్ని ఖండిస్తున్నామని కులాల పేరుతో రెచ్చ గొడితే ఖబర్దార్ అని, నీ పై దాడి జరగలేదు అంటే సుంకలమ్మ గుడిలో ప్రమాణం కి సిద్ధమా అని ,కోటి రూపాయలు విలువ చేసే అంత నాయకుడివి నీవు కాదుఅంటూ టీడీపి నేతలు రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, వాణిజ్య విభాగపు కార్యదర్శి నల్లగారి భాస్కర్ రెడ్డి లు వరప్రసాద్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. స్థానిక తెదేపా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ రాజకీయాల్లో కులాన్ని వాడుకుని పబ్బం గడుపుకోవడం దురదృష్టకరం అని బీసీ ఈ మైనార్టీ కులానికి సంబంధించిన వ్యక్తిని అయిన నన్ను 'ఒక అమ్మకు, ఒక అబ్బకు పుట్టినావా?'అనడం హుందా తనమా అని ప్రశ్నించారు. ఇంతవరకు వ్యక్తిగత విమర్శలకు వెళ్లకుండా గౌరవప్రదంగా స్పందించామని, అయితే వరప్రసాద్ మాటల హద్దులు దాటడంతో తామూ స్పందించాల్సి వచ్చిందన్నారు. తాను 49 ఏళ్లుగా బేతేలు చర్చి పరిసరాల్లో నివసిస్తున్నా నని, తన గురించి అక్కడి ప్రజలందరికీ తెలుసునని స్పష్టం చేశారు. ఇప్పటికైనా పరకాల బాలపాణి వాస్తవాలు మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి, పట్టణ నాయకులు గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నియమాలు పాటించండి

**పులివెందుల , జనవరి 8 , ప్రభాతవార్త :**



రోడ్డు మీద ప్రయాణించే టప్పుడు వాహన దారులు నియమాలు పాటించి నిండు ప్రాణాలు కాపాడుకుం దాం అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అన్నారు. రోడ్డు భద్రతామాసం 2026లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 155 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరికీ రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్య తపై, మద్యం సేవించి వాహనం నడపకూడదనే విషయంపై, సీటు బెల్టు మరియు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనీ అధిక వేగం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

## మత్తు పదార్తలవలన జీవితం నాశనం : ఎస్సై

**సుండుపల్లి, జనవరి 08,ప్రభాతవార్త :**



మత్తు పదార్థాలను వినియోగం జీవితానికి అనర్థం అని సుండుపల్లి ఎస్సై హుస్సేన్ తెలిపారు. మత్తు పదార్థాల వలన చోటు చేసుకునే చెడు పర్యావసనాలను ఎం కే ఆర్ కళాశాల విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా సుండుపల్లి ఎస్సై హుస్సేన్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వలన జీవితాలు తలకిందులు అవుతాయని చట్టప్రకారం కూడా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం వల్ల ఆరోగ్యకరమైన వాతావరణంలో చక్కగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీతి నిజాయితీతోనే ఈ స్థాయికి ఎదిగా


**పులివెందుల,జనవరి 8 , ప్రభాతవార్త :**



పట్టణంలో తెదేపా నాయకులు బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ వర్గాలపై కక్ష సాధింపు ధోరణి లో ఉన్నారని కులం పేరుతో చులకనగా మాట్లాడడం జరుగుతోందని ఎన్ని ప్రలోభాలకు లోను చేసిన నేను జగన్, అవినాష్‌రెడిల వెంటే ఉంటానని, నీతి నిజాయితీ తోనే ఈ స్థాయికి ఎదిగానని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ తెదేపా నాయకులు మీడియా సమావేశం పెట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం తగదు అన్నారు. బీసీ కులానికి చెందిన వాడినని తక్కువగా దూషించి మాట్లాడుతున్నారని కేసులతో భయపెట్టిన డబ్బులు ఇస్తామని ప్రలోభాలు పెట్టిన లొంగే ప్రసక్తి లేదన్నారు. నాపై దాడి జరిగిందని తప్పుడు ఆరోపణలు టిడిపి నేతలు చేశారని దమ్ము ధైర్యం ఉంటే ఒక అబ్బకు పుట్టి ఉంటే కొట్టిన వారిని పిలుచుకుని వచ్చి మీరు ఎక్కడికైనా సరే వచ్చి నిరూపించాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు చేయడం మానీ హుందాతనంతో రాజకీయాలు చేయాలన్నారు.

## స్వచ్ఛ రథం పై అవగాహన

**దువ్వూరు, జనవరి 08, ప్రభాతవార్త:**



ఈ నెల 17వ తేదీ నుండి మండలంలో పరిశుభ్రతపై జరిగే స్వచ్ఛ రథంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ దువ్వూరు మండలం స్వచ్ఛ రథం కింద ఎంపిక అయిందని ఈనెల 17వ తేదీ నుండి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ రథం పర్యటించి ఇళ్లలో ఉన్న పొడి చెత్త మరియు ఇతర పాత వస్తువులను తీసుకొని వాటి నుండి సమకూరే ఆదాయంతో గ్రామపంచాయతీలో పని చేపడతారన్నారు. ఇళ్లల్లో ఉన్న ప్లాస్టిక్ సీసాలు, కవర్లు, పాల ప్యాకెట్లు అలాగే గాజు సీసాలు, న్యూస్ పేపర్లను తీసుకొని అవి ఎంత విలువ చేస్తాయో ఆ మేరకు నిత్యావసర సరుకులు గాని, డబ్బు కానీ చెల్లిస్తారన్నారు. ఈ పథకాన్ని కడప జిల్లాలో మొట్ట మొదటగా దువ్వూరు మండలంలో చేపడుతున్నట్లు తెలిపారు. అందువల్ల జనాభా పంచాయతీ కార్యదర్శులు దీనిపై అవగాహన పెంచుకొని ఖచ్చితంగా చేయవలసిన అవసరం ఉందన్నారు. అలాగే తడి, పొడి చెత్త నుండి వేరు చేసే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని అన్నారు. ఈ సదస్సులో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట రమణారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేస్తా

**బి. కొత్తకోట జనవరి 8 ప్రభాతవార్త :**



బి కొత్తకోట మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎంపీపీ రాధా ప్రదీప్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాధ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు మండలంలో చేసిన అభివృద్ధి పనులను సభకు వివరించి భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రగతి నివేదికలను, ప్రతిపాదనలను సూచించారు. పలువురు ఎంపిటీసీలు, సర్పంచులు తమ గ్రామ సచివాలయాల పరిధిలోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి సంబంధిత అధికారులు పరిష్కార హామీ ఇచ్చారు. ఈ మండల సర్వ సభ్య సమావేశానికి ఎంపీడీవో ఘకూర్ తోపాటు మండలంలోని ఎంపిటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## హక్కుల విషయంలో ఇబ్బందులు ఉండరాదు

**సుండుపల్లి, జనవరి 08,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే జరిగిన గ్రామాలలో నూతన పట్టాదార్ పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్ల రెవిన్యూ అధికారి ఇంచార్జి జాయింట్ కలెక్టర్ విశ్వేశ్వర నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తూ,లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, రైతుల భూమి హక్కుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్ చాంద్, డిప్యూటీ తహసీల్దార్ వినీత్ కుమార్ రెడ్డి, వి ఆర్ ఒ వెంకటసుబ్బయ్య రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## దొంగతనాల నివారణకు సూచనలు

**మైదుకూరు, జనవరి 08, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పండుగ సెలవుల్లో సొంత ఊర్లకు వెళ్లే వారు తమ విలువైన సొత్తు మరియు నివాసాల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని అర్బన్ సిఐ కె.రమణారెడ్డి కోరారు. నేరాల నియంత్రణ మరియు దొంగతనాల అరికట్టడమే లక్ష్యంగా పలు కీలక సూచనలు ఊర్లకు వెళ్లే వారు తమ ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదు మరియు ఇతర విలువైన సామాగ్రిని ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి.ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరం, ఇది పగలు మరియు రాత్రి సమయాల్లో జరిగే అవాంఛనీయ సంఘటనలను గుర్తించడంలో పోలీసులకు ఎంతో దోహదపడుతుందన్నారు. పండుగకు ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.

## 108లో ప్రసవం

**యర్రగుంట్ల జనవరి 8, ప్రభాతవార్త :**

108 అంబులెన్స్ సిబ్బంది ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు కాపాడటమే కాదు.. పురిటి నొప్పులతో ఉన్న గర్భవతికి కాన్పు కూడా చేశారు. పసిగుడ్డుకు లోకాన్ని చూపించడంతో మానవత్వాన్ని చాటి చెప్పారు. యర్రగుంట్ల 108 వాహన సిబ్బంది గర్భిణీకి సుఖ ప్రసవం చేశారు. ఈ ఘటనలో తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన గర్భిణీ శ్రావణి పురిటి నొప్పులు రావడంతో 108కి సమాచారం అందించారు కుటుంబ సభ్యులు. 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆమెకు పురిటి నొప్పులు తీవ్రం కావడంతో వాహనం లోనే 108 సిబ్బంది కమల్ భాష, స్థానిక ఆశ వర్కర్ సహాయం తో సుఖ ప్రసవం చేసి తల్లీబిడ్డల్ని రక్షించారు. తమ బిడ్డను కాపాడిన 108 సిబ్బందికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పుకున్నారు.

## హెల్మెట్ ఉంటేనే పెట్రోల్

**రాయచోటి టౌన్ జనవరి 08 ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనంపై వెళ్లే వారికి హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ పట్టాలని పెట్రోల్ బంకు యాజమాన్యానికి సిబ్బందికి కుల్లాయప్ప ఎస్ఐ సుధాకర్ రెడ్డిలు తెలిపారు. ఏ మేరకు వారు ద్విచక్ర వాహదారులకు అవగాహన కల్పించారు. ప్రతి పెట్రోల్ బంకులో అందరికీ సూచించినట్లు వారు తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ లేనిది ప్రయాణిస్తే పెట్రోల్ బంక్ లలో పెట్రోల్ లేకుండా ఇబ్బంది పడకూడదని అంతేకాకుండా ద్విచక్ర వాహనదారిని యొక్క రక్షణ కోసమే తమ హెల్మెట్ ధరించమని చెప్తున్నామని వారు సూచించారు.

## ప్రాథమిక దశలోనే బోధకాలను నివారించవచ్చు

**బద్వేలు అర్బన్, జనవరి 8, ప్రభాతవార్త**



బోదకాల (ఫైలేరియా) వ్యాధిని ప్రథమ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నియంత్రించవచ్చని కోటవీధి యుపిహెచ్ సి వైద్యాధికారి సౌమ్య తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా బోదకాల వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సలహాలు సూచనలు అందించారు. కోటవీధి పరిధిలో 8, సురేంద్రనగర్ పరిధిలో 2 ఫైలేరియా కేసులు గుర్తించినట్లు డా. సౌమ్య వెల్లడించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహ రెడ్డి మాట్లాడుతూ బోదకాల వ్యాధిగ్రస్తులకు అవసరమైన కిట్లు, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే, ప్రతి సోమవారం కీటక జనిత వ్యాధుల నివారణకు సంబంధించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి యాప్‌ల ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేస్తూ శుభ్రత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ వెంకటమ్మ, వైద్య సిబ్బంది శ్రీరామయ్య, జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు శిక్షణ

**చిన్నమండెం జనవరి 8 ప్రభాతవార్త:**




మండలంలోని బొర్రెడ్డిగారిపల్లి , టీ. సాకిబండ రైతు సేవ కేంద్రాలలో మామిడిలో పూత దశ నుండి కాయ దశ వరకు ఆశించే పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శాఖాధికారి సురేష్ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి శాస్త్రవేత్త డా. పీరూసాహెబ్ ముఖ్య వనరుల వ్యక్తిగా హాజరై రైతులకు అవగాహన కల్పించారు. పూత దశలో తేనెమంచు పురుగులు, పక్షికన్ను తెగులు, బూడిద తెగులు మరియు మసి తెగులు అధికంగా వస్తాయని తెలిపారు. వీటి నియంత్రణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ/లీటరు నీటికి లే దా కార్బెండిజామ్ 1 గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. రైతులు మందుల పిచికారీ సమయంలో సిఫారసు చేసిన మోతాదులను మా త్రమే పాటించాలని, ఒకే రకం మందులను వరుసగా ఉపయోగించకుండా మా ర్పిడి పద్ధతిలో వినియోగించాలని, పిచికారీ చేసిన తర్వాత కనీసం 15 రోజులు పంటను కోయకుండా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉద్యాన అధికారి సురేష్ బాబు మామిడికాయలు కోడిగుడ్డు సైజులో ఉన్నప్పు డు ఫ్రూట్ కవర్స్ వాడడం ద్వారా తెగుళ్ళ, పురుగులు ఆశించకుండా రైతులు దిగుబడి పెంచుకోవడంతో పాటు నాణ్యత గల ఫలాలను పొందవచ్చని వాటిని ఎగుమతి చేస్తే, అధిక ధరలు పొందచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు లు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ లు బాలాజీ, ఉషారాణి పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శిగా చిన్న గురయ్య

**బద్వేలు అర్బన్, జనవరి 8, ప్రభాత వార్త**



కడప జిల్లా ఓబీసీ మోర్చా సమావేశం ఈరోజు నిర్వహించబడింది. ఈ సమావేశంలో భాగంగా ఓబీసీ మోర్చా కడప జిల్లా కమిటీని ఏర్పాటులో నియోజకవర్గానికి చెందిన మున్నెల్లి చిన్న పిల్లలు గురయ్యను ఓబీసీ మోర్చా కడప జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా మున్నెల్లి చిన్న గురయ్య మాట్లాడుతూ, కడప జిల్లాలోని బీసీలందరినీ ఐక్యం చేసి బీసీ వర్గాల్లో చైతన్యం తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. అదే సిద్ధాంతంతో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రతి మండలంలో ఓబీసీ మోర్చా కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి గ్రామానికి సేవలందించేందుకు బీజేపీ పార్టీ ఎప్పటికీ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన బీజేపీ కడప జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, ఓబీసీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు, ఉపాధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనాద్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి రమణాచారి, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ బంగారయ్యతో పాటు పార్టీ నాయకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మండల అభివృద్ధికి కృషి చేయాలి

**కురబలకోట, జనవరి 8 ప్రభాతవార్త :**



మండల అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇన్‌చార్జ్ ఎంపిపి ఎంజి.భూదేవి అన్నారు. గురువారం కురబలకోట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల కేంద్రమైన కురబలకోటకు మదనపల్లె నుంచి టౌన్ సర్వీస్ నడపాలని కోఆప్షన్‌మెంబర్ ఎరసానుల్లా, కురబలకోట రైల్వేస్టేషన్ బస్టాప్ వద్ద బస్సులు ఆపడం లేదని కురబలకోట సర్పంచ్ సుజాతలు ఆర్టీసి అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. స్వచ్ఛాభారత్‌పై పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, మండలంలో నిరుపయోగంగా ఉన్న మంచినీటి హ్యాండ్‌బోర్లలో భూగర్భజలాలు పెరిగాయని వాటిని అన్నింటిని వినియోగంలోకి తీసుకువస్తామని ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్‌కోసం ధరఖాస్తు చేసుకొన్న రైతులందరికి విడతల వారీగా ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్‌కు మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద చెరువుల సప్లై చానల్స్ పనులు చేపట్టనున్నట్లు ఏపిఓ సుబ్రమణ్యం తెలిపారు. వ్యవసాయ రంగానికి కూలీల కొరత రాకుండా కేంద్ర ప్రభుత్వం పనిదినాలను తగ్గించిందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జడ్పిటిసి జ్యోతి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్‌లు ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ఎంపిటిసిలు ఆనందరెడ్డి, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయాలి

**రామసముద్రం జనవరి 8 ప్రభాతవార్త**

వికసిత్ భారత్ జి రాం జి పథకం కింద చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని పథక సంచాలకులు వెంకటరత్నం సిబ్బందికి ఆదేశాలిచ్చారు. రామసముద్రం మండలంలోని మానేవారిపల్లి పంచాయతీ లో వేసిన రోడ్డు ను పరిశీలించి అక్కడ నాయకులతో మాట్లాడారు.అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా గోపాల్ రెడ్డి కొబ్బరి తోట, చిట్టెంవారి పల్లి లో నీ పశువుల షెడ్డు పరిశీలించారు. మండల కేంద్రంలో వికసిత్ జి రాం జి పథక సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కూలీలకు పనులను కల్పించాలని, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవిక మిషన్ గ్రామీణ్ గూర్చి తెలియజేశారు.ఈ పథకం కింద ఇప్పటి వరకు ఉన్న 100 రోజుల పనిదినాలు 125 రోజులు పని దినాలుగా ఏప్రిల్ నుండి అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు.నీటి సంరక్షణ , నీటి నిల్వ పనులను చేపట్టాలని ఫారం ఫాండ్ ,కంపోస్ట్ బిట్స్ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వెంకటరత్నం, ఏపీ ఓ మాధవి, జే ఈ రెడ్డి ఈశ్వర్, టిడిపి నాయకులు భువనేశ్వర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెంబకూరు, కాప్పల్లె సచివాలయాల తనికీ

**రామసముద్రం జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని చెంబకూరు, కాప్పల్లె గ్రామ సచివాలయాలను ఎంపిడిఓ 2 అన్నపూర్ణ ఆకస్మికంగా తనికీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు పంచాయతీ సిబ్బందితో ఆమె గురువారం సమావేశం నిర్వహించారు .ఫ్యామిలీ సర్వే, మనమిత్ర సర్వేలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని ప్రభుత్వ సేవలు పొందేందుకు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసుకునేలా చూడాలన్నారు, ప్రజలకు సిబ్బంది ఎల్లవేలలా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నా ఎంపిడిఓ 1అన్నపూర్ణ, పంచాయతీ సెక్రటరీ లు రెడ్డిశేఖర్, ఎం. సుబ్బారెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఇస్తిమాకు భారీగా ముస్లిం సోదరులు

**రామసముద్రం జనవరి 8 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో బుదవారం ప్రారంభమైన ముస్లిం మత ఆధ్యాత్మిక కార్యక్రమం ఇస్తిమా గురువారం ముగిసింది. మండలంలో మొదటిసారి జరిగిన ఈ ఇస్తిమాకు వేల సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సుమారు ముప్పై ఎకరాల మైదానంలో ఈ కార్యక్రమం జరుగగా రెండు రోజులూ ఈ మైదానం ముస్లిమ్ సోదరులతో కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ముస్లిం మత గురువు, వక్తలు ముస్లిం పవిత్ర గ్రంథం ఖురాన్ కు సంబంధించి సూక్తులు వివరించారు.

## నిరుపేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**బద్వేలు, జనవరి 8 ( ప్రభాత వార్త):**




బద్వేలు పట్టణంలోని సద్గురువు సాయిబాబా గుడి వద్ద భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఏ ఆర్ ఎస్ రతన్ టాటా ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారెల్ల మెమొరబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, రిటైర్డ్ కళాశాల అధ్యాపకులు మారెల్ల శ్రీనివాసులు, ఆవాజ్ కమిటీ పట్టణ అధ్యక్షులు ఎస్.ఎ. సత్తార్ మాట్లాడుతూ అమెరికాలో నివసిస్తూ మాతృదేశంలోని పేదలకు సహాయం చేస్తున్న దాతల సేవాభావం దేశభక్తికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి సేవాతత్పర కార్యక్రమాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పడిగె వెంకటరమణ, ఆవాజ్ కమిటీ సభ్యులు అన్వర్ బాష్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ గోకులం ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 8 ప్రభాత వార్త**



ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి గురువారం ప్రొద్దుటూరు మండలంలోని సోములవారి పల్లె పంచాయతీ సోములవారి పల్లె గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు బైరగాని సుగుణ, బత్తల లక్ష్మి పేరు మీద మంజూరైన నూతన పశువుల షెడ్డు నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రయోజనాలు కలిగించే ఈ మినీ గోకులాలను మంజూరైన వారు సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కె.సి. కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, సోములవారి పల్లె మాజీ సర్పంచ్ సాంబశివుడు, ఎంపిడివో సూర్యనారాయణ రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి ధనుంజయ రెడ్డి, ఏపిఓ మహేశ్వర్ రెడ్డి, బత్తల శేఖర్, పామిడి సురేంద్ర, పోడమల శ్రీనివాసులు, పోడమల చంద్ర, పోడమల కృష్ణ, పోడమల ఆంజనేయులు, ఇల్లురు వెంకటేష్, తాటి సుబ్బయ్య, బడుగు శివ, గూటం అన్నయ్య, గూటం రవి, తాటి పరందాముడు, పిల్లకత్తుల వెంకటేష్, పాపనబోయిన సుదీష్, పల్లేటి రాముడు, మోహన్, హనుమంత్ రెడ్డి, సోములవారి పల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ENDOWMENTS DEPARTMENT
SRI RAMALAYAM
Nakkalavandlapalli(V), Galiveedu(M), Annamayya District
e-Procurement Tender
NIT.NO.P/COE/1529/2025-16 Dt:23.11.2025
e-Tenders are invited through the e-Procurement portal for Re-Construction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
TRUSTEE

ENDOWMENTS DEPARTMENT
SRI ANJANEYA SWAMY TEMPLE
at Settypalli Bidiki(V),Sambepalli(M), Annamayya District
e-Procurement Tender
NIT.NO.P/COE/1529/2025-288 Dt:23.11.2025
e-Tenders are invited through the e-Procurement portal for Construction of Parakram. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
EXECUTIVE OFFICER

